ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
18-10-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 43 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి


2 లో

# మూసీ ప్రక్షాళన నదికి పునర్జీవనం

మురికి కూపంగా, చుట్టుపక్కల మనుషులు జీవించడానికే కష్టంగా మారిన మూసీని ప్రక్షాళన చేసి, నదికి పునర్జీవనం కల్పించడం ద్వారా పరివాహక ప్రాంత ప్రజలకు గొప్ప మేలు చేకూరడమే కాదు, హైదరాబాద్ నగరానికి సాంస్కృతిక, ఆర్థిక పునరుత్తేజం, తెలంగాణకు పునర్నిర్వచనం కల్పించినట్టవుతుంది. మూసీ నది పునరుజ్జీవనంతో.. హైదరాబాద్‌కు పునరుత్తేజం.. తెలంగాణకు పునర్నిర్వచనం.

## నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ



జయభేరి, హర్యానా, అక్టోబర్ 17:

హర్యానాలో ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం సైనీతో సీఎంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. గురువారం వేడుకగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఎపి సీఎం చంద్రబాబు, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ శిండే, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. కాగా, ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 49 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. దీంతో మూడోసారి బిజెపి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## సీఎం చంద్రబాబు హైరిస్క్ వీఐపీల భద్రత సీఆర్‌పీఎఫ్‌కి అప్పగింత

- ఎన్‌ఎస్‌జీ కమాండోలను ఉపసంహరించాలని కేంద్రం నిర్ణయం
- వీఐపీల భద్రత కోసం సీఆర్‌పీఎఫ్ 7వ బెటాలియన్‌కు హోంశాఖ ఆమోదం
- నెలలోగా హైరిస్క్ వీఐపీల భద్రత బాధ్యతలను చేపట్టనున్న సీఆర్‌పీఎఫ్

జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 17:

దేశవ్యాప్తంగా 9 మంది 'హై రిస్క్' వీఐపీల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. వీరి భద్రత నుంచి ఎన్ఎస్‌జీ కమాండోలను పూర్తిగా ఉపసంహరించుకొని, ఆ బాధ్యతలను సీఆర్‌పీఎఫ్‌కు అప్పగించేందుకు సిద్ధమైంది. వచ్చే నెలలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన

...మిగతాది 2 లో



## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చిట్ చాట్..!



జయభేరి, హైదరాబాద్ :

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క చీర కాదు మేము అధికారంలోకి వస్తే రెండు చీరలు ఇస్తామని చెప్పారు.బతుకమ్మ రోజు ఒక్క చీర కాదు కధా, ఉన్న చీర కూడా బంద్ పెట్టారు.అధికారంలోకి వస్తే రైతు బంధు రూ.10,000 కాదు, రూ.15,000 ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.కేసీఆర్ కిట్ బంద్ చేశారుచేప పిల్లలు చెరువుల్లోనే వదలడం లేదు, చేప పిల్లలు తక్కువగా పోవాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నారు.చేప పిల్లలకు టెండర్ పిలవలేదు, ముదిరాజ్‌లకు గంగపుత్రులకు తీవ్రమైన అన్యాయం చేసింది ఈ ప్రభుత్వం.

...మిగతాది 2 లో



## 23న తెలంగాణ కేబినెట్

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 17:

తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయిఈనెల 23వ తేదీన తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం ప్రకటన జారీ చేశారు.మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

...మిగతాది 2 లో

## కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా..?



జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 17:

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా మరో నెల రోజుల్లో కొత్త చీఫ్ జస్టిస్ రాబోతున్నారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా(సిజెఐ) డివై చంద్రచూడ్ సుప్రీం కోర్టు సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సంజీవ ఖన్నా పేరుని కేంద్రానికి సూచించారు. గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ కు లేఖ రాసింది. ఆ లేఖలో ఆయన తదుపరి చీఫ్ జస్టిస్ పేరుని ప్రస్తావించాలని.. మెమోరాండమ్ ప్రొసీజర్ ప్రకారం రెకమెండ్ చేయాలని అడిగింది.ప్రస్తుత సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10, 2024న ముగియనుంది. రెండేళ్ల క్రితం ఆయన డిసెంబర్ 17, 2022న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భారతదేశపు 50వ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసిన తరువాత సుప్రీం కోర్టులోని మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. జస్టిస్ డివై చంద్రచూడ్ తండ్రి వైవి చంద్రచూడ్ భారతదేశపు సుప్రీం కోర్టు లో సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. ఆయన ఫిబ్రవరి 22, 1978 నుంచి జూలై 11, 1985 వరకు ఏడు సంవత్సరాలకు పైగా సిజెఐ పదవిలో ఉన్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా నవంబర్ 10, 2024 నుంచి మే 13, 2025 వరకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా పదవి చేపట్టనున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో ప్రస్తుతం సిజెఐ చంద్రచూడ్ తరువాత ఆయనే సీనియర్ మోస్ట్ జడ్డి. జస్టిస్ సంజీవ్ ఖన్నా జనవరి 2019 నుంచి

...మిగతాది 2 లో

## పకడ్బందీగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు



జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 17:

ఈనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జరిగే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో నేడు సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం నుండి కమీషన్ చైర్మన్ డా. మహేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొనగా, సచివాలయం నుండి డీజీపీ జితేందర్, కమీషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, SPDCL MD ముషాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, దీనికోసం 46 పరీక్షా కేంద్రాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో

...మిగతాది 2 లో

## మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీకి బిగిస్తున్న ఉచ్చు



జయభేరి, గుంటూరు:

మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీకి గడ్డుకాలం ఎదురయింది. చిలకలూరిపేట లోని శారద హైస్కూల్లో నాడు నేడు పనుల కింద 40 లక్షల రూపాయలు నిధులను మాజీ మంత్రి విడుదల రజిని ఆరోపణలు వచ్చాయిద. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది నాడు నేడు పనుల్లో జరిగిన ఈ అవినీతి వ్యవహారంలో విడదల రజనీపై స్కూలు ప్రిన్సిపల్, సిబ్బంది, మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేసారు.

## భారత్ అమ్ములపొదిలోకి.. ప్రిడేటర్ డ్రోన్లు

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## సీఆర్‌పీఎఫ్‌కి అప్పగింత

కొత్త బెటాలియన్‌ను సీఆర్‌పీఎఫ్‌కు కేటాయిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఇటీవలే పార్లమెంటు భద్రతా విధుల నుంచి ఉపసంహరించిన వీఐపీ భద్రతా విభాగాన్ని సీఆర్‌పీఎఫ్ 7వ బెటాలియన్‌గా కేటాయించింది.

**హై-రిస్క్ వీఐపీలు వీరే..**

ప్రస్తుతం నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) బ్లాక్ క్యాట్ కమాండోలు 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత కల్పిస్తున్న వీఐపీలు 9 మంది ఉన్నారు. ఈ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్, బీజేపీ సీనియర్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ఉన్నారు. వీరందరి భద్రతను ఇకపై సీఆర్‌పీఎఫ్ చూసుకోనుంది. సీఎం చంద్రబాబు భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసుల బృందం ఇటీవల ఢిల్లీకి వెళ్లిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా రెండు బలగాల మధ్య భద్రతా విధుల బదిలీ ప్రక్రియ ఒక నెల లోపు పూర్తవుతుందని కేంద్ర హోంశాఖ వర్గాలు భావిస్తున్నాయి. వీఐపీల భద్రతా విధుల నుంచి ఎన్ఎస్‌జీని ఉపసంహరిస్తే దాదాపు 450 మంది 'బ్లాక్ క్యాట్' కమాండోలు కేంద్రానికి అందుబాటులో ఉంటారు. ఎన్ఎస్‌జీని కేవలం ఉగ్రవాద నిరోధానికి మాత్రమే వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## 23న తెలంగాణ కేబినెట్

హైడ్రాకు చట్టబద్ధతతో పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించనున్నారు. జీహెచ్ఎంసీ అధికారాలు ఇటీవలనే హైడ్రాకు కట్టబెడుతూ పురపాలకశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ యాక్ట్ చట్ట సవరణ బిల్లుపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. ఇక వచ్చే అసెంబ్లీ సమావేశాల నిర్వహణతో పాటు చర్చించే అంశాలపై కూడా సమాలోచనలు చేయనున్నారు. ఇవే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు కుల గణన వంటి అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది..!మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళలను సీరియస్ గా తీసుకుంది. పరివాహన ప్రాంతంలో ఉన్న నిర్వాసితులకు ఇళ్లను కేటాయించే పనిలో పడింది. ఇప్పటికే చాలా ఇళ్లకు మార్కింగ్ కూడా చేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా మూసీ సుందరీకరణను తీసుకుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ భేటీలో ఈ విషయంపై లోతుగా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇక రాష్ట్రంలో చాలా మంది రైతులు పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇందుకోసం తీసుకొచ్చిన రైతు భరోసా స్కీమ్ పై కేబినెట్ చర్చించనుంది. విధివిధానాలను ఖరారు చేసే అంశంపై సమాలోచనలు చేయనుంది. ఇక రుణమాఫీ స్కీమ్ కూడా చర్చకు రానుంది. ఈ నెలాఖారులోపు మిగిలిపోయిన రైతులకు కూడా రుణమాఫీ స్కీమ్ వర్తింపజేస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై కూడా కీలకంగా చర్చించే అవకాశం ఉంది.

## హరీష్ రావు చిట్ చాట్..!

మార్పు మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇవాళ ఈ మార్పులు చేస్తోందిరెండు చీరలు అన్నారు, ఉన్న చీర పోయింది.డబుల్ చేప పిల్లలు చెరువుల్లో వేస్తామనీ చెప్పి ఒక్క చేప పిల్ల కూడా చెరువుల్లో వేయలేదు, ఇదీ మార్పు చెరువులు పూర్తిగా నిండినప్పటికీ చేప పిల్లలు ఎందుకు వేయడం లేదు? ఆగస్ట్ లో పోయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చినా పోయలేదు. మేము 100కోట్లు ఖర్చు చేస్తే. కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లల కోసం బడ్జెట్ లో పెట్టిందె 16కోట్లు. రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ రీజనల్ రింగ్ రోడ్ మా హయంలో ఉత్తర, దక్షిణ భాగం రెండు భాగాలుగా ప్రతిపాదన చేశాం. ఉత్తర భాగం 158 కిలోమీటర్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భూసేకరణ కోసం 3ఏ ద్వారా నోటిఫికేషన్లు ఇవ్వటం జరిగింది. ఖర్చు మాత్రం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి సగం భరించేలా ప్రతిపాదన. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతోంది, భూసేకరణ చేయడం లేదు, ఎందుకు ఆలస్యం జరుగుతోంది? ఉత్తర భాగంలో యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ విలువ ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించాలి. ఎల్ సి టి వారికి దక్షిణ భాగంలో అలైన్మెంట్ ఫైనల్ చేయమని నేషనల్ హైవే అథారిటీ వారు చెప్పారు. 182 కిలోమీటర్ల అలైన్మెంట్ పూర్తి చేసింది. దక్షిణ భాగం అలైన్మెంట్ పూర్తిగా మార్చారు ప్రముఖుల భూములు ఉన్నాయి అని అలైన్మెంట్ మార్చారు. ఒక్కసారి ఫైనల్ చేసిన అలైన్మెంట్ ని నేషనల్ హైవే అథారిటీ వారు ఒప్పుకోరు అని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం అలైన్మెంట్ మార్చింది. నేషనల్ హైవే అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అలైన్మెంట్ ని ఒప్పుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్లుతో దక్షిణ భాగం రీజనల్ రింగ్ రోడ నిర్మించబోతుంది. అలైన్మెంట్ మార్చడం వల్ల 182 కిలోమీటర్ల నుంచి 198 కిలోమీటర్లకు పెరిగింది. కాంట్రాక్టర్ల లాభం కోసం 20 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేస్తున్నారు. రుణమాఫీ కోసం అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మల అంటున్నారు, అలైన్మెంట్ మార్చడం వల్ల 20 వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు మరి? మీ లాభం కోసం 20,000 కోట్ల అప్పు చేస్తారా అని ప్రశ్నించారు.

## పకడ్బందీగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు

ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమీషనర్లు కూడా తగు బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. TGPSC చైర్మన్ డా. ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2011 సంవత్సరం అనంతరం గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని, కొన్ని సంవత్సరాల అనంతరం జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా ఆక్టివ్ గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని, ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి అన్నారు. గ్రూప్ 1 జరిగే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తు తోపాటు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు చేపట్టామని డీజీపీ జితేందర్ తెలిపారు. TGPSC కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీ లను ఏర్పాటు చేసి, TGPSC కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ప్రతి స్టెప్ లోనూ కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అందచేశామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు, మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే, 85 శాతం అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఒక గంటను అదనంగా కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైతే పరీక్ష రాయడానికి సహాయకులు (స్క్రైబ్ ) అవసరమో, ఆ అభ్యర్థుల హాల్ టికెట్లపై ప్రత్యేకంగా పేర్కొనడం జరిగిందని, స్క్రైబ్ ల సహాయంతో పరీక్షలు వ్రాసే వారికి ప్రత్యేకంగా 4 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి వెల్లడించారు. అన్నిపరీక్షా కేంద్రాల 46 వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా అందించేవిధంగా చర్యలు చేపట్టినట్టు, ఇందుకుగాను ముగ్గురు సి.ఈ లు పర్యవేక్షిస్తారని SPDCL ఎండీ ముషారఫ్ అలీ అన్నారు. అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# మూసీ ప్రక్షాళన నదికి పునర్జీవనం

**తెలంగాణ ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను నిర్ధేశించే కార్యాచరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం అయిదు ప్రముఖ సంస్థలతో కలిసిన కన్సార్షియమ్ కు పనులు అప్పగించినట్టు తెలిపారు. ఈ కన్సార్షియమ్ వచ్చే 18 నెలల్లో డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్, ప్రాజెక్టుకు కావలసిన నిధులు, నిధుల సమీకరణకు ఉన్న మార్గాలను అధ్యయనం చేసి నివేదిస్తుందని చెప్పారు.**



**జయభేరి, హైదరాబాద్ :**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మీడియా సమావేశంలో సమగ్రంగా వివరించారు. అనేక సందేహాలను నివృతి చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. ఇది మూసీ సుందరీకరణ కాదు. ఇది మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. ఇందుకోసం ఎంపిక చేసిన కన్సార్షియమ్‌లోని అయిదు కంపెనీలు భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పూర్తి చేసిన అనేక కీలకమైన ప్రాజెక్టుల వివరాలను వీడియో ప్రజెంటేషన్ ద్వారా చూపించారు. ఈ కన్సార్షియమ్ కోసం ప్రభుత్వం 141 కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. 1.50 లక్షల కోట్ల రూపాయలంటూ జరుగుతున్నది కొందరు కావాలని చేస్తున్న ప్రచారం మాత్రమే. ఇంకా డీపీఆర్ పూర్తి కాలేదు. ఆరు నుంచి ఆరున్నర సంవత్సరాల్లో మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఈ ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మురికి కూపంగా మారిన మూసీ పరీవాహక ప్రాంతంలో దుర్భర జీవితం గడుపుతున్న వారిని ఆదుకుంటాం. మూసీ పునరుజ్జీవనం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్వాసితులను అక్కున చేర్చుకోవాలన్నది ప్రభుత్వ సంకల్పం.

**ఈ ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మురికి కూపంగా మారిన మూసీ పరీవాహక ప్రాంతంలో దుర్భర జీవితం గడుపుతున్న వారిని ఆదుకుంటాం. మూసీ పునరుజ్జీవనం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్వాసితులను అక్కున చేర్చుకోవాలన్నది ప్రభుత్వ సంకల్పం.**

నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రతిపక్షాలు సరైన సూచనలు, సలహాలతో ముందుకు రావాలి. అవసరమైతే ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రత్యామ్నాయాలపై చర్చించడానికి సిద్ధం. ఎవరైనా ఎలాంటి ప్రతిపాదనలైనా ఇవ్వొచ్చు. అపోహలు, అనుమానాలు సృష్టించి గందరగోళ పరచొద్దు. ప్రత్యామ్నాయ ప్రణాళికలతో వస్తే ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

మనుషులే కాదు వారి మనసులను కూడా గెలవాలి. మూసీ పునరుజ్జీవన కోసం సంప్రదింపులే ముఖ్యం. నిర్వాసితులకు అండగా నిలవడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి అన్ని చర్యలు తీసుకుంటాం. పర్యావరణ వేత్తలు, విద్యా వేత్తలు, సంపాదకులతో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. బాధితులకు నష్టపరిహారం ఎంతమేరకు ఇవ్వాలి. ఎట్లా ఇవ్వాలన్న అంశాలపై బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, వామపక్ష పార్టీలతో పాటు పాత్రికేయులు కూడా రాతపూర్వకంగా ప్రతిపాదనలు, సూచనలు చేయాలి. ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటే ముందుకు రండి. మాకు ప్రజలిచ్చిన బాధ్యతను గుర్తెరిగి పనిచేస్తున్నాం. హైడ్రాకు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ముడిపెట్టొద్దు. సలహాలు, సూచనలు ఇవ్వకుండా కేవలం ప్రజల్లో అనుమానాలు, అపోహలు కలిగించొద్దు. మూసీ గర్భంలో కొందరు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. పరీవాహక ప్రాంతంలో ప్రభుత్వం ఎక్కడా కూల్చివేతలకు పాల్పడలేదు. వారికి మంచి జీవితం కల్పించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే 1600 మందికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చాం. నాగరికతకు నదులకు విడదీయరాని అనుబంధం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే చెరువులు, కుంటలు, నాలాలు పోయాయి. మూసీని కూడా కాలగర్భంలో కలిపి చరిత్ర హీనులుగా మిగిలిపోదామా. ప్రభుత్వం ఒక మంచి ప్రణాళికతో ముందుకొచ్చింది. భారీ వర్షాలొచ్చినప్పుడు ముంచెత్తిన వరదలతో బెంగళూరు, చెన్నై, వయనాడ్ లాంటి నగరాలు అతలాకుతలమైన పరిస్థితులను చూశాం. ఇటీవల ఖమ్మం, విజయవాడల్లో వచ్చిన వరదలు ఎలాంటి విపత్తును సృష్టించాయో కళ్లముందే ఉదాహరణలుగా ఉన్నాయి. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా. ఈ ప్రాజెక్టు తెలంగాణలోని 4 కోట్ల ప్రజలను నిర్దేశించబోతోంది. అభివృద్ధిని రాజకీయాలతో ముడిపెట్టొద్దు. ఈ మీడియా సమావేశంలో మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, కన్సార్షియమ్ లోని ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా..?

సుప్రీం కోర్టులో జడ్జిగా సేవలు అందిస్తున్నారు. సుప్రీం కోర్టులో ఆయన పనితీరు, తీసుకున్న నిర్ణయాలుతో ప్రశంసలందుకున్నారు. ఆయన జుడిషియల్ కెరీర్‌లో ఒక వివాదం ఉంది. సుప్రీం కోర్టు జడ్జిగా ఆయన నియామకం చాలా వివాదాస్పదంగా జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సుప్రీం కోర్టు జడ్డిగా నియామక ప్రక్రియలో ఆయన కంటే 33 సీనియర్ జడ్జీలు ఉండగా.. వయసులో, అనుభవంలో చాలా చిన్నవాడైన సంజీవ్ ఖన్నాకు ఆ అవకాశం లభించింది. అయితే ఈ వివాదాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పనితీరుతో కొన్ని నెలల్లోనే అధిగమించారు.ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హయాంలో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు.. ఎమర్జెన్సీకి నిరసనగా సుప్రీం కోర్టు జడ్జి అయిన జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా తన పదవికి రాజీనామా చేశారు. జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా సోదరుడి కుమారుడే ఈ జస్టిస్ సంజీవ్ ఖన్నా. జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా తన పదవి కాలంలో సుప్రీం కోర్టులో అందించిన సేవలకు గుర్తింపు పొందారు.


**జస్టిస్ సంజీవ్ ఖన్నాకు రెండు దశాబ్దాల జుడిషియల్ అనుభవం**

సుప్రీం కోర్టులో జడ్డిగా నియామకం పొందే ముందు జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టులో 14 సంవత్సరాలు సేవలందించారు. ట్యాక్సేషన్, కమర్షియల్ చట్టాలలో ఆయనకు మంచి పట్టు ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఈ రంగాలలో ఆయన పలు కీలక తీర్పులు వెలువరించారు. మే 14, 1960లో జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పూర్తి చేసి.. 1983లో లాయర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. ఢిల్లీ జిల్లా కోర్టుల్లో ఆయన తన కెరీర్ ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు, ట్రిబనల్స్ లో వాదించేవారు. సంజీవ్ ఖన్నా ఎక్కువగా రాజ్యాంగ చట్టాలు, డైరెక్ట్ ట్యాక్స్, కంపెనీ లా, భూ చట్టాలు, పర్యవరణ చట్టాలు, బిజినెస్ కార్పొరేట్ తగాదాల్లో ఆర్బిట్రేషన్ లాంటి కేసులు ఆయన వాదించారు.

# భారత్ అమ్ములపొదిలోకి.. ప్రిడేటర్ డ్రోన్లు

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 17:**

ప్రిడేటర్ డ్రోన్లు చాలా సామర్థ్యం కలిగినవి. అటు ఇంటెలిజెన్స్ సమాచార సేకరణతో పాటు ఈ ప్రెడేటర్ డ్రోన్లు శత్రువును గుర్తించి దాడి చేయగలవు. వాస్తవానికి యుద్ధ భూమిలో సమాచారం ప్రాణవాయువు లాంటిది. కచ్చితమైన టార్గెట్‌ను ఎంచుకుని దాడి చేయడానికి సహకరించడంతోపాటు.. ఆయుధాల వృథాను అరికడుతాయి. తాజాగా కొనుగోలు చేసిన ప్రిడేటర్లు దేశ సరిహద్దుల్లో భారత్‌కు ఆధిపత్యాన్ని అందించనున్నాయి. సముద్ర తీరాల్లోనే కాదు.. హిమాలయ శిఖరాల్లో మన సైన్యానికి కొత్త బలాన్ని తీసుకురానున్నాయి. ఇప్పటికే చైనా వద్ద చియాహోంగ్4, వింగ్‌లంగ్2.. దాయాది దేశం పాకిస్థాన్ వద్ద షహపర్2, వింగ్‌లంగ్2, బైరక్తర్ టీబీ2 వంటి డ్రోన్‌లు ఉన్నాయి. భారత్ వద్ద ఇప్పటి వరకు ఈ స్థాయి యూఏవీలులేవు. కానీ, ప్రస్తుత ప్రెడేటర్ల రాకతో, వద్ద పరిస్థితి మారుతుంది. ఈ డ్రోన్‌లకు అనేక ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి కదలికలను వారు స్పష్టంగా గుర్తించగలుగుతాయి. ఈ ప్రెడేటర్లు శత్రువుల బంకర్లు, రాకెట్లు, క్షిపణి వ్యవస్థలను పసిగడతాయి. వీటి సాయంతో అత్యవసర సమయాల్లో ప్రత్యర్థులపై కూడా దాడి చేసి పట్టుకోగలుగుతాయి. భారత్ ఇప్పటికే ఈ రెండు స్కైగార్డియన్ డ్రోన్‌లను అమెరికాలోని జనరల్ అటామిక్స్ నుంచి లీజుకు తీసుకుంది. చైనా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినప్పుడు తూర్పు లడఖ్‌లో వీటిని మోహరించారు. ఎల్ఏసీ వెంట ఉన్న ఈ మానవరహిత వైమానిక వాహనాలు దళాలకు చాలా స్పష్టమైన చిత్రాలను అందించాయి. ఇటీవల హంటర్ కిల్లర్ గా పిలిచే ఎంక్యూ 9 బీ డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. భారత సైనిక శక్తిని పెంచే లక్ష్యంతో



భద్రతా వ్యవహారాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ సీసీఎస్ ఈ ఆమోదం తెలిపింది. ఇందులో అమెరికా నుంచి 31 ప్రిడేటర్ లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్‌ల కొనుగోలు, అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాముల స్వదేశీ నిర్మాణానికి సంబంధించిన డీల్‌కు బుధవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎంక్యూ 9 బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్‌లను అమెరికా జనరల్ అటామిక్స్ నుండి ఫారిన్ మిలిటరీ సేల్స్ ఛానెల్ కింద సుమారు 3.1 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో కొనుగోలు చేస్తారు. దాదాపు రూ.40,000 కోట్లతో అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాములను నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని సీసీఎస్ రెండు ప్రధాన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఈ రక్షణ ఒప్పందం అర్థం ఏమిటో మనం అర్థం చేసుకుందాం.. ఎందుకంటే ఇటీవల, తన అమెరికా పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో తన సమావేశంలో కూడా ఈ ఒప్పందాన్ని చర్చించారు. ఇదే ఎంక్యూ 9 బీ కిల్లర్ డ్రోన్, దీని ఒప్పందం చాలా కాలంగా చర్చించబడింది. త్వరలోనే ఈ ఒప్పందం తుది రూపుదిద్దుకోవచ్చని మోదీ అమెరికా పర్యటనలో వెల్లడైంది. చివరికి అదే జరిగింది.ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్ అనేది సుదూర శ్రేణి డ్రోన్, ఇది అధిక ఎత్తులో నిరంతర నిఘా సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కిల్లర్ డ్రోన్‌లలో సీ గార్డియన్, స్కై గార్డియన్ రెండు ప్రధాన రకాలు. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్‌లు హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (HALE) విభాగంలోకి వస్తాయి. ఈ డ్రోన్‌లు అత్యాధునిక నిఘా పరికరాలతో గగనతలంలో ఎక్కువసేపు గడపగలవు. ప్రిడేటర్ డ్రోన్లు 50,000 అడుగుల ఎత్తులో 35 గంటల పాటు నిరంతరంగా ఎగురుతాయి. ఇది గంటకు 442 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. వీటి పేలోడ్ కెపాసిటీ 1,700 కిలోలు. 450 కిలోల బరువున్న బాంబులను మోసుకెళ్లగలదు. వేరియంట్‌లను బట్టి ఈ డ్రోన్‌లలో స్వల్ప మార్పులు ఉన్నాయి. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్లు చాలా దూరం నుండి లక్ష్యాలను ఛేధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఇవి 1850 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువులను లక్ష్యంగా చేసుకోగలిగేంత శక్తివంతమైనవి. భారతదేశం ఈ డ్రోన్‌లను కలిగి ఉండటంతో, పాకిస్తాన్‌లోని అనేక నగరాలను పర్యవేక్షించవచ్చు. ఇదొక్కటే కాదు. వాటికి చైనాపై కూడా కన్నేసి ఉంచొచ్చు. ఈ డ్రోన్‌లలో అనేక రకాల క్షిపణులు అమర్చబడి ఉంటాయి, ఇవి ట్యాంకులు, నౌకలు లేదా భూమిపై ఉన్న దేనినైనా నాశనం చేయగలవు. ఈ డ్రోన్‌ను అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ పరికరాల కంపెనీ 'జనరల్ అటామిక్స్' తయారు చేసింది.

# నాచారంలో ఎమ్మెల్యే అధికారులతో విస్తృత పర్యటన

జయభేరి, ఉప్పల్ :

కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులు పూర్తి అయినను ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణతో కలిసి పటేల్ కుంట చెరువును పర్యవేక్షించడం జరిగింది. తక్షణమే సివరాజ్ డైవర్షన్ పైప్ లైన్ ను వాడుకలోకి తేవాలని ఆదేశించడం జరిగింది. అలాగే చెరువు చుట్టూ బండు నిర్మించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. అనంతరం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించేందుకు FTC యంత్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎరుకల బస్తీలో చెరువుకు ఆనుకొని నిర్మించుకున్న ఇండ్లలోని వారు హైడ్రా వల్ల మా ఇల్లులు ఏమైనా పోతాయేమోనని భయపడుతుండటంతో వారికి భరోసా ఇచ్చి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అంటూ ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, గ్రేటర్ BRS నాయకులు సాయిజన్ శేకర్, ఇరిగేషన్ అధికారులు DE నరేందర్, AEE సుధీర్, స్థానిక బారాసా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.





## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

జయభేరి, ఉప్పల్ :

స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే. హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన జంగ రవి కూతురు జంగ రీతు ప్రసన్న లక్ష్మి అరుంధతి మెడికల్ కాలేజీ దుండిగల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/ రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, కాలేరు నవీన్, డివిజన్ మాజీ అధ్యక్షుడు Dr BV చారి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల

జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వాల్మీకి రచించిన రామాయణంలో దసరాగా జరుపుకునే శ్రీరాముడి రావణుని చంపడం, దీపావళిగా జరుపుకునే శ్రీరాముడు వనవాసం నుండి తిరిగి రావడం అలాగే మహాభారతంలో యుద్ధం తర్వాత యుదిష్టిరుని సందర్శించిన మహర్షుల్లో వాల్మీకి ఒకరు అని వాల్మీకి ఉన్న విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా పేకాట

- పేకాట స్థావరం పై ఎస్ఓటీ, కీసర పోలీసుల దాడి
- పట్టుబడిన మాజీ ఎంపీటీసీ జలాల్ పురం సత్తిరెడ్డి, కీసర మండల సాక్షి రిపోర్టర్ బి.అంజిరెడ్డి
- 49,480 రూపాయల నగదు, 1 సెట్ ప్లేయింగ్ కార్డ్స్, 6 మొబైల్ ఫోన్లు, 2 కార్లు, 9 బైకులు స్వాదీనం

జయభేరి, కీసర, అక్టోబర్ 17 :



గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై కీసర పోలీసులు ఎస్ఓటీ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో దాడి చేసి 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కీసరలోని మాజీ ఎంపీటీసీ జలాల్ పురం సత్తిరెడ్డి ఫార్మ్ హౌస్ లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు కీసర పోలీసులు మరియూ ఎస్ఓటీ పోలీసులు కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారిలో మాజీ ఎంపీటీసీ జలాల్ పురం సత్తిరెడ్డి, 20 సంవత్సరాలుగా కీసర మండల సాక్షి రిపోర్టర్ గా పనిచేస్తున్న బి.అంజిరెడ్డి లు ఇరువురు కూడా పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. సత్తిరెడ్డి ఈ మధ్యే పేకాట ఆడుతూ పోలీసులకు దొరకడం కొసమెరుపు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో 1) జలాల్ పురం సత్తిరెడ్డి, 2) సింగోజు నరసింహరాజు, 3) కందాడి ప్రభాకర్ రెడ్డి, 4) జూపల్లి అశోక్, 5) మీసా శ్రీనివాసులు, 6) బలిజోనిబావి అంజిరెడ్డి, 7) జూపల్లి విజయేందర్, 8) మాచారి ఆంజనేయులు ఉన్నారు. పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 49,480 రూపాయల నగదు, 1 సెట్ ప్లేయింగ్ కార్డ్స్, 6 మొబైల్ ఫోన్లు, 2 కార్లు, 9 బైకులు స్వాదీనం చేసుకుని కీసర పోలీసులకు అప్పగించారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.



## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మేయర్ మాట్లాడుతూ.. రామాయణన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గన్ని నిర్దేశించిన మహనీయుడు వాల్మీకి మహర్షి, విరు రామాయణాన్ని రచించడమే కాదు సంస్కృత భాషకు ఆధికవిగా కూడా ప్రసిద్ధి గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కమీషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, అనంత్ రెడ్డి, కౌడే పోచయ్య, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బొడిగే కృష్ణ శ్రీధర్ రెడ్డి, యాసారం మహేష్, బండారి రవీందర్, ప్రభకర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు డిఈ సాయినాథ్ గౌడ్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప 7వ వర్డు లో చిల్డ్రన్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. గురువారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప 7వ వర్డు లో అంచాన వ్యయం దాదాపు 6 లక్షల చిల్డ్రన్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసరు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. ఈ పార్కులో చిన్నారులకు ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ మొదలగు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్ అకీటి శైలజా బల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జయభేరి, ఘట్కేసర్

## పరవాడ మండలంలో రి సర్వే గ్రామసభలు

- భూ యజమానులు ఈ రి సర్వేని ఉపయోగించుకోవాలన్న తాసిల్దార్ అంబేద్కర్



జయభేరి, పరవాడ :

పరవాడ మండలంలో రి సర్వే గ్రామసభలను నిర్వహించబడతాయని పరవాడ తాసిల్దార్ఎస్ వి అంబేద్కర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రి సర్వేలు అక్టోబర్ 17 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అని భూ యజమానులు భూమి కొలతలలో ఏమి తేడా కాని,పాసుబుక్లు పై ఏమి అయ్యిన తప్పులు ఉన్నట్టులు అయ్యితే ఈ సభ దృష్టిలోకి తేవాలని తెలిపారు. రి సర్వే గ్రామ సభలు 19వ తేదీన కలపాక, 22వ తేదీన పరవాడ,24వ తేదీన కన్నూరు,26వ తేదీన పెంట సీమ బోనంగి, 26వ తేదీన పి భోనంగి, 29వ తేదీన బరిణికం పంచాయతీ,నవంబర్ 1వ వ తేదీన ఈ భోనంగి పంచాయతీలో గొర్లి వాణి పాలెంలో గల రామాలయం నందు రీ సర్వే గ్రామసభ నిర్వహించబడుతుందని, 2వ తేదీన ఏడిమెట్ల మర్రిపాలెంలో, 5 తేదీన పెదమసిడీ వాడ విలేజ్ సచివాలయంలో రీ సర్వే గ్రామసభ నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .ఈ గ్రామ సభలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మార్వో అంబేద్కర్ కోరారు.

# జర్నలిస్ట్ అరుణ్ త్యాగిపై దాడి



జయభేరి, హైదరాబాద్ :

సంతోష్ నగర్ లోని తన ఇంటివద్దనుండి ఉదయం తొమ్మిది గంటల సమయంలో కారులో బయటకు వెళ్తుండగా మేస్త్రి బాలరాజు అతని కూతురు మరో నలుగురు మహిళలతో కలిసి కారునును అడ్డగించి రాళ్ళతో విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దాడిలో కారు అద్దాలు ధ్వంసం కాగా, త్యాగి చేతిపై ఒంటిపై బలమైన గాయాలు అయ్యాయి. అంతటితో ఆగకుండా అతని మెడలోని రెండుతులాల రుద్రాక్ష పొదిగి ఉన్న బంగారు చైన్ ను, ఎనభై వేల రూపాయల విలువైన శామ్సంగ్ మొబైల్ పోన్, క్రెడిట్ కార్డును లాక్కున్నారు. బాధితుడు 100 కు కాల్ చేసి పిర్యాదు చేయగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని రక్షించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధితుడు అరుణ్ కుమార్ త్యాగి మీడియాతో మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నాపై ఈ దాడి జరిగిందని, దీని వెనకాల ల్యాండ్ గ్రాబర్



నారాయణ హస్తముందని అన్నారు. నాపై దాడి చేసిన మహిళలు జవహర్ నగర్ లో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జా జరిగినా, అక్రమ నిర్మాణాలు వెలసినా ఒక పథకం ప్రకారం అక్కడ తిష్ట వేసి వార్తలు రాసే విలేకరులను టార్గెట్ చేస్తూ వారిపై దాడులు చేయడం, ఎస్ సి, ఎస్టీ కేసులు పెడుతూ భయబ్రాంతులకు గురి చేయడం అలవాటుగా మారిందని అన్నారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను భూమాఫియాను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల పర్యటన




జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల పర్యటన. గురువారం పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు పర్యటించి నారపల్లి పెద్ద చెరువులో వాటర్ శాంపిల్లాను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. గత మాసంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డికి నారపల్లి, పోచారం, అన్నోజిగూడ పరిసర గ్రామాలకు చెంగిచెర్ల కమేల నుండి వ్యర్థాలను విడిచి పెట్టడం వల్ల భూగర్భ జలాలు కలిశుతంమావడమే కాకుండా ప్రజలకు పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుందని అలాగే శ్వాసకోశ వ్యాధులు కూడా వ్యాప్తి చెందుతున్నాయని వినతి పత్రం అందజేశమని వారి ఆదేశానుసారం గురువారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వాటర్ శాంపి లను తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ మహేష్, కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, నాయకులు సురివి శ్రీనివాస్ గౌడ్, అబ్బావతి నీ నరసింహ, మోటుపల్లి శ్రీనివాస్, అఖిటి బల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విస్సన్నపేటలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

- గ్రామ ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టిన ఉత్తరాంధ్ర బీసీ అధ్యక్షుడు కృష్ణం నాయుడు

జయభేరి, పరవాడ :



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న విస్సన్నపేట గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయము నందు ప్రపంచానికి కానుకగా ఇచ్చిన రామాయణాన్ని వ్రాసిన ఆదికవి మహర్షి వ్యాస మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేయడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలో పాల్గొన్న గ్రామ ప్రజలకు పండ్లు స్వీట్లు, స్వామి వారి కండువాలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బిసి ఉపాధ్యక్షులు కే కృష్ణంనాయుడు, బీసీ మహిళా అధ్యక్షురాలు కె ఉమామహేశ్వరి, జిల్లా బీసీ అధ్యక్షులు మాసవరపు అప్పారావు,పెందుర్తి, ఎలమంచిలి,నియోజకవర్గ కన్వీనర్స్ మాసవరపు వెంకీ నాయుడు, గడ్డం అయ్యప్ప మండల కన్వీనర్, జి బాబురావు , మాసవరపు ఉమా, కే అప్పారావు, సమారత సేవా ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల పరవాడ కండధర్మ ప్రచారకులు వెన్నెల అప్పలనాయుడు , గ్రామ పెద్దలు, బీసీ మహిళలు, ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ అప్పారావు , వాల్మీకి జయంతి వేడుకలో పాల్గొన్నారు.



# వాల్మీకి మహర్షి జయంతి

✍ **జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం ఘట్కేసర్ మున్సిపల్ ఆఫీసులో ఘట్కేసర్ మునిసిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. వాల్మీకి జయంతి పండుగను గొప్ప హిందూ ఇతిహాసం రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిగా జరుపుకుంటారు. కార్యక్రమాలలో కమీషనర్ యం.డి సాబేర్ అలీ, వైస్ చైర్మన్ పి మాధవ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ కే అనురాధ, 17వ వార్డు కౌన్సిలర్ బి నర్సింగ్ రావు, కోఆప్షన్ మెంబెర్స్ యస్.కే శౌకత్ మియా, మేనేజర్ ఎన్. వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పల్లె విజయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ విష్ణు శివాలయ అభివృద్ధికి నిధుల మంజూరుకై విజ్ఞప్తి

- వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు



✍ **జయభేరి, అక్టోబర్ 17:**

ఉద్దెమర్రిలో అక్కన్న మాదన్నలు నిర్మించిన శ్రీ విష్ణు శ్రీ శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విష్ణు శివాలయం కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ.. అతి పురాతనమైన శ్రీ విష్ణు శివాలయాన్ని దాతల సహకారంతో అభవృద్ధి చేస్తున్నామని తెలిపారు. మరిన్ని సౌకర్యాల కల్పన కోసం రూ.50 లక్షల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులతో ఆలయ ముఖద్వారముపైన రెండు గాలిగోపురాలు, కళ్యాణమండపం, నిర్మించుటకు సి.జి.ఎఫ్. నిధుల ద్వారా నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిదంగా దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం వాగు ఒడ్డున పుష్కర ఘాట్ నిర్మించగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకటగిరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# నిబంధనలు తుంగలో తొక్కిన పరవాడ మద్యం షాపులు

- స్టేట్ హైవే పెరిపెరల్ 5 కి.మీ



✍ **జయభేరి, పరవాడ:**

కూటమి ప్రభత్వ ఎక్సైజ్పాలసీ2024 ఆదిలోని ఎగతాళికి వేదికైంది. వారం రోజుల కోసం ప్రొవిజనల్ లైసెన్స్ పొందిన మద్యం వ్యాపారులు అప్పుడే హైవే ఎక్కేశారు. జివిఎంసి పెరిపెరల్ 5కిలోమీటర్ల నిబంధనను తుంగలో తొక్కి గొర్లెవానిపాలెం, పరవాడ, తానాం గ్రామాల్లో దుఖానాలు తెరిచేశారు. భారీగా అమ్మకాలు సాగించేస్తున్నారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అంటూ సబ్బవరం ఎక్సైజ్ అధికారులు అస్సలు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా షాపులు ఏర్పాటు చేస్తున్నారు.

**గాజువాక - పంచదార్ల-యలమంచిలి(జిపివై)**

రహదారి స్టేట్ హైవేగా పేర్కొన్నారు. 20వేల జనాభా ఉంటే 220మీటర్లు, అంతకు మించి జనాభా ఉంటే 500మీటర్లు దూరాన్ని పాటించాలి. అంటే స్టేట్ హైవేలపై మద్యం దుఖానాలు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధం. అటువంటి షాపులను తొలగించాలి, లేకుంటే న్యాయ వివాదంలో ఇరుక్కోక తప్పదు. పరవాడలోసినిమాహాలు జంక్షన్, ఎకోనోహోటల్ జంక్షన్, గొర్లెవానిపాలెంలలో షాపులు తెరిచి విక్రయాలు సయితం ప్రారంభించారు. వీరివైపు ఎక్సైజ్ అధికారులు కనీసం చూడటం లేదంటే నిబంధనలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్థమవుతుంది. ఇక పట్టణ పరిసర 5కిలో మీటర్లు ప్రాంతంలో ఏర్పాటు చేసే మద్యం దుకాణాలు ప్రస్తుతం చెల్లిస్తున్న 65లక్షలకు అదనంగా మరో 20లక్షల రూపాయలు చెల్లించాలి. ఈ మొత్తం చెల్లిస్తారో చెల్లించరో తెలీకుండానే తానాం, గొర్లెవానిపాలెం, పరవాడ షాపుల్లో విక్రయాలను సబ్బవరం ఎక్సైజ్ అధికారులు అనుమతిస్తున్నారు. వారం రోజుల ప్రొవిజనల్ లైసెన్స్ ఇచ్చాం. ఇవన్నీ సరిచేస్తాం అని అంటే చేతులు కాలాక అకులు పట్టుకుంటాం అన్నట్టే ఉంది వీరు తీరు. స్టేట్ హైవే నిబంధనలు అమలు చేయకుంటే న్యాయవివాదాల్లో ఎక్సైజ్ అధికారులు ఇరుక్కున్నట్టే మరి.

# మురుగులో జీవనం.. నిత్యం నరకం



✍ **జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో మొహమ్మద్ ఫర్ఖుమ్ దలి ఇంటి వద్ద వర్షం కురిసినప్పుడల్లా నీరంతా రోడ్డుపైనే నిలుస్తుంది. పాదాచారాలు ఎటు వెళ్లలేని పరిస్థితి. వాహనాలు వెళ్లిన సమయంలో పాదాచారులపై బురద పడుతుంది. వాన నీళ్లు ఎక్కువ కాలం నిలిచిపోయి ఉండడంతో దోమలు వ్యాప్తిచెంది, ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వార్డ్ ప్రజల ఆరోగ్యా పరిస్థితుల దృష్ట్యా సమస్యను పరిష్కరించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం

✍ **జయభేరి, ఉప్పల్ :**



ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం మందుముల పరమేశ్వర్ రెడ్డి. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని



ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సోషించారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, టీపీసీసీ ప్రతినిది తొఫిక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, సీత రాం రెడ్డి, నాచారం మహాకాళి దేవాలయ ఛైర్మెన్ కృష్ణ రెడ్డి, సుర్వి మురళి గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, ప్రకాష్ రెడ్డి, మల్లాపూర్, డివిజన్ అధ్యక్షులు రఫీక్, బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్, విజయ్, కాప్రా సాయి, సీనియర్ నాయకులు జలీల్ పశ, లూకాస్, దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆకారపు అరుణ్ పటేల్, అమరేశ్వరి, లింగం, నామ్ రాజి రెడ్డి, పూస సత్తయ్య, బొక్క సురేష్, సమియాల్, అజీజ్ ఖాన్, చింతల బాబురావు, బిట్ల రాము, జావేద్, రఘూవేంద్ర, గణేష్ నాయక్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రాజన్న, ఖజా మౌలానా, తోకట రాజు, చెటపు రాం రెడ్డి, గొరిగే మహేష్, నాగారం వెంకటేష్, భూత్కూర్ రాజు, కంచమిది శ్రీనివాస్, గొరిగే మల్లేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, కుమార్ స్వామి, అలుగుల అనీల్ కుమార్, బాకారం అరుణ్, ప్రేమ్, మారేష్, బీరప్ప, మమత, ఎహ్ ఆర్ మోహన్, అబ్రహం, భారతమ్మ, జయమ్మ, లీలావతి, సుష్మిత, మమతా, మంచాల రఘు, శ్రీరాములు, జంగయ్య, అంజయ్య, మహేందర్, రాధా కృష్ణ, గణేష్, జగదీష్, సిబ్బారావు, భారత్, గీత, జ్యోతి, ప్రేమలత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన పరశురామ్ సీఐకి శాలువాతో సత్కరించి

✍ **జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ టౌన్ లో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన SHOగా బాధ్యతలు చేపట్టిన పరశురామ్ CI ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారిని శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా మాధవరెడ్డి బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నూతనంగా వచ్చిన సిఐ చాలా చురుకైన వ్యక్తి అని ప్రతి విషయంలో అవగాహనతో ముందుకు వెళ్తారని ఘట్కేసర్ మున్సిపాలిటీలో యువత చాలామంది డ్రగ్స్ మహమ్మారికి బానిసలు అవుతున్నారని వారిని డక్స్ కి అలవాటు కాకుండా వారికి కట్టడి చేసి ప్రతి హాస్టల్ పై నిఘా ఉంచాలని రాత్రిపూట గస్తీ ఎక్కువ చేసి సీసీ కెమెరాల నిఘా ద్వారా దొంగతనాలు జరగకుండా చూడాలని. మేము బిఆర్ఎస్ పార్టీ తరపున ఎల్లప్పుడు మీకు సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజలకు తగ్గిన సూచనలు ఇస్తూ మంచి పోలీస్ ఆఫీసర్ గా ప్రజల మన్నాలు పొందాలని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బేతాళ నర్సింగ్ రావు, బండారి ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధా రాఘవ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్ రావు, చిలుకూరి గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్ మియా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పడిగం వెంకటేశ్వర్ రావు, బొక్క విష్ణువర్ధన్ రెడ్డి, పల్లె విజయ్ గౌడ్, రొద్ద యాదగిరి, దేవరకొండ రాజా చారి, మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, గఫార్, బిజిలి సదానందం, షానవాజ్. నగేష్. భానుక నవీన్. వరికుప్పల మహేశ్వరి నరసింహ. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సోషల్ మీడియా సభ్యులు MD. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం

- హైకోర్టు స్టే తదుపరి విచారణ ఈ నెల 21 కి వాయిదా

✍ **జయభేరి, అక్టోబర్ 17:-**





కీసర మండలంలోని రాంపల్లి దాయర, కీసర, బోగారం, యాద్గార్ పల్లి గ్రామాలను సమీప మున్సిపాలిటీలో విలీనం చేయడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సంబం ధిత అధికారులకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా వేసింది. పైన పేర్కొన్న గ్రామాలను మున్సిపాలిటీల నుంచి తొలగించి పంచాయతీలుగానే కొనసాగించాలని రాంపల్లి దాయరకు చెందిన మాజీ వార్డు సభ్యులు ముక్క మహేందర్, మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ కందాడి శ్రీనివాస్ రెడ్డి , బి.రాంబాబు, జి లాలీ యాదవ్, జై .మహేందర్ భూపతి , కౌకుట్ల. శ్రీకాంత్ రెడ్డి ,ఎస్. భూపాల్ రెడ్డి , సి.హెచ్ నాగరాజు, ఎస్ సుదర్శన్ లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అశోక్ ఆరాదే. జస్టిస్ శ్రీనివాసరావు ధర్మాసనం మంగళ వారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున న్యాయవాది పూస మల్లేశ్, బి. హనుమంతు, ఎం.నర్సింహ వాదనలు వినిపించారు. పైన తెలిపిన గ్రామాలను మున్సిపాలిటీల్లో కలుపుతూ సెప్టెంబర్ 2 2024న రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నంబర్ 3ని వెంటనే రద్దు చేసి తమ గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చడం అంటే భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం నిబంధనలలోని పార్ట్9ని ఉల్లంఘించినట్లేనని తెలిపారు. ఆర్టికల్ 243 ఈ ప్రకారం ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాగానే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. కానీ, ఫిబ్రవరి 2, 2024 నాటికి స్థానికి సంస్థల ఎన్నికలు ముగిసినా నేటికి ఎన్నికలను నిర్వహించలేదన్నారు. పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చాలంటే జనాభా పెరుగుదలపై ఆధారపడి ఉంటుందని.. అంతే కాకుండా గ్రామ పంచాయితీల్లో వ్యవసాయం, వివిధ ఉపాధి పనుల మార్పులపై ప్రభావం చూపుతుందని చెప్పారు. అయినా ప్రభుత్వం మార్చాలని నిర్ణయించినప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని నిబంధనలను అనుసరించాలి కానీ అవేమీ అనుసరించకుండా పంచాయతీలను మార్చడంతో అక్కడ ఉపాధి కూడా కరువై మహాత్మాగాంధి ఉపాధి పనుల కింద కీసర మండలంలో దాదాపుగా 2900 మందికి ఉపాధి లేకుండా పోతుందని ధర్మా సనం దృష్టికి తెచ్చారు. మున్సిపాలిటీల్లో కలిపిన గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చి అక్కడ నివసిస్తున్న జనాభాను ఆదుకోవాలని ధర్మాస నాన్ని కోరారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది. ఆలోపు కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది.



# మృతుని కుటుంబాన్ని పరామర్శ..

- మాజీ ఎఫ్డీసీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి
- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

✍ **జయభేరి, గజ్వేల్ మార్కుక్, అక్టోబర్ 17 :**

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో ఏంబరి బాల నరసయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎఫ్డీసీ మాజీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు, మండల బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ నరేందర్, ఆధ్వర్యంలో రూ 35000 ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

# దశదినకర్మ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే



✍ **జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల పరిధిలోని కమలపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ ఎలక్ట్రానిక్ మీడియా (ప్రెస్ క్లబ్) అధ్యక్షులు మహా న్యూస్ రిపోర్టర్ నర్ర భానుచందర్ తల్లి నర్ర రాములమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, నర్ర రాములమ్మ చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, PACS చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, PACS డైరెక్టర్ లోకసాని వెంకట్ రెడ్డి, సూర్యతండా మాజీ సర్పంచ్ నారాయణ, ముదిగొండ మాజీ సర్పంచ్ సత్యం, జటావత్ తండా మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ MPTC బిక్కునాయక్, మేకల వెంకటయ్య, సందగల్ల వీరయ్య, అప్పనాల గురువయ్య, ముంత మల్లేష్, దుబ్బ చరణ్, మల్లేపల్లి కృష్ణారెడ్డి, నల్ల సైదులు, కొత్తేమ్ శేఖర్, దూదిమెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి రాంగ్ ఫైర్..
## కౌంటర్లకు ప్రతి కౌంటర్లతో డైలమా

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 17:**



బీఆర్ఎస్‌కు అన్ని బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్దామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి 'డబుల్' ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది. హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న ఇండ్లను కూల్చివేతకు శ్రీకారం చుట్టింది. అయితే దీనిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 'మేము నిర్మిస్తే మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి లక్షల కూల్చివేతలు మీవి' అని మండిపడ్డారు. హైడ్రా పేరుతో బుల్డోజర్ రాజ్యం నడుపుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయితే దీనిపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. అధికారాలు సైతం కల్పించింది. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించడంతో అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును పెంచనుంది. దీంతో కేటీఆర్ ఒకటి తలిస్తే.. మరొకటి అయింది.ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను నిర్మించొద్దని పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. దాదాపు 2,900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలో ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ ప్రశ్నించారు ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. దీనికి సీఎం ఘాటుగా స్పందించారు. 2017లోనే నేవీ రాడర్ స్టేషన్‌కు భూ బదలాయింపు జరిగిందని, అప్పుడు అంగీకరించి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని.. వివాదాలకు తెరలేపేవారు దేశ రక్షణ, భద్రతపై ఆలోచించాలని సూచించారు. దేశ భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితుల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టును వివాదాస్పదం చేయడం సరికాదని సూచించారు. కేటీఆర్.. ప్రభుత్వాన్ని ఇరుకునబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలన్నీ తుస్ మంటున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఏదీ కలిసి రావడం లేదని, పార్టీ పటిష్ఠం ఎలా అనే దానిపైనా అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ప్రజల్లోకి ఏ అంశంతో ముందుకెళ్లాలి.. ఎలా వారి మద్దతు పొందాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు.



## అన్నదానం తో మహా పుణ్యం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 17 :**

గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని 18 వ వార్డ్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా అర్చన, అభిషేకం, నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ శ్రీ సాయిబాబా అనుగ్రహంతో అందరూ బాగుండాలని పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, అనంతరం యువ నాయకుడు ఎన్ సి సంతోష్ ఆధ్వర్యంలో నర్సింహా రెడ్డి, తోట అమరేందర్ రావు, సుధాకర్ రెడ్డికి శాలువాతో సన్మానించి ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ ప్రజల్లో భక్తి భావం పెంపొందిస్తున్నారని వారిని అభినందించారు,




## అర్థిక సహాయం అందజేసిన కేఎన్ఆర్



**జయభేరి, గజ్వేల్ ములుగు, అక్టోబర్ 17 :**

మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన చెంది బూదమ్మ గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కేఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కడపల నరసింహారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సలీం, సంజీవులు, వెంకటేష్, మహంకాళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలోనే స్కిల్ యూనివర్శిటీ



**జయభేరి, తిరుపతి, అక్టోబరు 17:**

ఆంధ్రప్రదేశ్ యువత కోసం చంద్రబాబు ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతోంది. ఈ వర్శిటీనీ రాష్ట్రంలోని ఏ జిల్లాలో ఏర్పాటు చేస్తే బావుంటుందనే కసరత్తు చేస్తోంది. అయితే స్కిల్ యూనివర్శిటీని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. తిరుపతి జల్లా ఏర్పేడు మండలం కొబాక దగ్గర 50 ఎకరాల స్థలంలో వర్శిటీని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారట. అలాగే ఈ యూనివర్శిటీకి వర్సిటీకి ఛైర్మన్‌గా వ్యాపారవేత్తలను నియమించాలనే ఆలోచనలో ఉన్నారట.గత ప్రభుత్వం స్కిల్ వర్సిటీ కోసం 50 ఎకరాలు కేటాయించింది.. కానీ అక్కడ ఎలాంటి నిర్మాణాలూ జరగలేదు. అందుకే ఏర్పేడు దగ్గర భూములు అందుబాటులో ఉండటంతో.. అక్కడ ఏర్పాటు చేయాలని నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ నిర్ణయించినట్ల తెలుస్తోంది. ఈ స్కిల్ వర్శిటీకి ప్రముఖ వ్యాపారవేత్తలను ఛైర్మన్, కో ఛైర్మన్‌లుగా నియమిస్తే ఉపయోగకరంగా ఉంటుందని.. పరిశ్రమల ద్వారా విద్యా ప్రణాళిక రూపకల్పన, యువతకు అవసరమైన శిక్షణ అందించాలని ఆలోచన చేస్తున్నారట. ఈ స్కిల్ యూనివర్శిటీలకు అనుబంధంగా.. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ కాలేజీలను కూడా అనుసంధానం చేయాలని భావిస్తున్నారు. ఈ వర్శిటీ, అనుబంధ కాలేజీల ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ, చదువుకుంటున్న యువతకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ స్కిల్ యూనివర్శిటీ ద్వారా.. రాష్ట్రంలో మెగా పరిశ్రమల సొంత క్యాంపస్‌లు, మధ్యతరహా, చిన్న పరిశ్రమల నైపుణ్య శిక్షణ కేంద్రాలను భారీగా పెంచాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా ఈ స్కిల్ శిక్షణ కేంద్రాలు 55 వరకు ఉండగా.. వాటిని 155కు పెంచబోతున్నారు. ఆయా పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. అలాగే ఉపాధి అవకాశాలకు తగిన విధంగా కూడా శిక్షణ ఇస్తారు. అంతేకాదు ఇంటర్మీడియట్‌లోపు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతకూ కూడా వారికి తగిన విధంగా శిక్షణ ఇవ్వనున్నారు. వీరికి ఉత్పత్తి, సేవల రంగాల్లో శిక్షణ ఇస్తారు. అలాగే రాష్ట్రంలో నైపుణ్య గణన పూర్తయ్యాకి.. ఆ నివేదకల్ని పరిశీలించనుంది.



## ఆర్వీఎంలో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు

- ఆర్వీఎం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు

**జయభేరి, గజ్వేల్ ములుగు అక్టోబర్ 17:**

సిద్దిపేట జిల్లా ములుగు లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రి ,మరియు మెడికల్ కళాశాలకు అనుబంధంగా 100 పడకలతో క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్వీఎం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ దేవరకొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు . గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు . ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకోగా, క్యాన్సర్ రోగులకు మెరుగైన సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు స్పష్టం చేశారు . గ్రామీణ , పట్టణ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు రకరకాల క్యాన్సర్ వ్యాధినపడి (మృత్యువాత) బాధపడుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం ముందస్తు రోగ నిర్ధారణ ప్రాణాలను కాపాడుటకు ఆర్వీఎం ఆసుపత్రి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు వచ్చినట్లు తెలిపారు . గత కొన్నేళ్లుగా అనేక వ్యాధులకు, అన్ని రకాల ఉచిత సేవలను అందిస్తూ పేద రోగుల మన్ననలు పొందుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . అయితే ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ క్యాన్సర్ ఆసుపత్రిలో అన్ని రకాల క్యాన్సర్ వ్యాధులకు మెడికల్ అంకాలజీ , రేడియేషన్ అంకాలజీ , గైనిక్ అంకాలజీ , శస్త్రచికిత్సల అంకాలజీ , సేవలను అందిస్తూ మరో ముందడుగు వేస్తుండగా, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు .

## కారు పార్టీ ఖాతం.. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే..

- బిఆర్ఏస్ కు చెందిన 60 మంది కాంగ్రెస్ లో చేరిక..
- పేదల సంక్షేమం అడ్డుకుంటున్న బిఆర్ఎస్
- అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకే పేదలను అడ్డుపెట్టుకుంటున్నబిఆర్ఎస్
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 17 :**

రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని మరో నాలుగు లక్షల మంది రైతులకు త్వరలోనే ప్రభుత్వం పంట మాఫీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండా కు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు సుమారు అరవై మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ 18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే రూ 2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులకు నిబంధనల మేరకు రుణమాఫీ అమలు చేయనుండగా, రైతు భరోసా, పంటల బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం కాగా, ఇందుకు కేటీఆర్, హరీష్ రావుల రెచ్చగొట్టే చర్యలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. మూసి సుందరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించగా, బిఆర్ఎస్ నేతల కబ్జాలు బయటపడతాయనే భయంతో గుర్తించిన పేదలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు.

అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీష్ రావులు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు తీవ్ర భారం అవుతుండగా, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని చేయాలని, కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గార్, దప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి




**జయభేరి, గజ్వేల్ వర్గల్, అక్టోబర్ 17 :**

గుర్తు తెలియని కారు వెనుకల నుండి వచ్చి స్కూటీని గుద్దడంతో మహిళా అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వర్గల్ మండలంలో చోటు చేసుకుంది. గౌరారం ఎస్ఐ కర్ణాకర్ రెడ్డీ తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన వనిత(46) కొడుకు దేవేందర్ (30) స్కూటీ పై హైద్రాబాద్ కు వెళ్తునారు.మధ్యానం 3 గంటల సమయంలో వర్గల్ మండలం అవుసులోన్పల్లి మార్స్ ఇండియా కంపెనీ వద్ద వెనకాల నుండి వేగంగా వస్తున్న గుర్తు తెలియని కారు ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టి వనిత తల మీదుగా వెళ్ళడంతో అక్కడిక్కడే మృతి చెందింది. తన కొడుకు దేవేందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్ఐ తెలిపారు

## విశాఖపట్నానికే ప్రాజెక్టు 77

**జయభేరి, విశాఖపట్టణం :**



ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నానికి పెట్టుబడులు తరలివస్తున్నాయి. విశాఖలో లులు మాల్, మల్టీప్లెక్స్ ఏర్పాటు చేస్తామని లులు గ్రూప్ ఇప్పటికే ప్రకటించింది. అటు టీసీఎస్ సైతం విశాఖపట్నానికి తరలిరానున్నట్లు ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల వెల్లడించారు. ఇప్పుడు విశాఖను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే విధంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా అణుశక్తితో దాడి చేయగలిగే రెండు జలాంతర్గాములను దేశీయంగా అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుతో పాటుగా 31 ఆయుధాలతో కూడిన MQ9B ప్రిడేటర్ డ్రోన్‌లను అమెరికా నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఇందుకు ఆమోదం తెలిపింది. చైనా దూకుడు కళ్లెం వేయడానికి న్యూక్లియర్ పవర్డ్ అటాక్ సబ్ మెరైన్లు ఉండాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వీటిని దేశీయంగా తయారు చేయాలని భావిస్తోంది. ఇక ఈ ప్రాజెక్టుకు.. ప్రాజెక్ట్ 77గా నామకరణం చేశారు. రూ.40000 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. అయితే సుధీర్ఘకాలంగా దీనికి ఆమోదం లభించలేదు. అయితే ఇటీవల జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్ట్ 77లో భాగంగా అణుశక్తితో దాడి చేయగలిగే రెండు జలాంతర్గాములను అభివృద్ధి చేయనున్నారు. నౌకాదళ పరిభాషలో వీటిని SSN అని పిలుస్తారు. ఇక ఇందులో క్షిపణులు, టార్పెడోలు, ఇతరత్రా ఆయుధాలు కూడా ఉంటాయి.అయితే ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన ఈ రూ.40000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం విశాఖపట్నాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. విశాఖలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గాములను తయారు చేయనున్నట్లు సమాచారం. అయితే మొదటి జలాంతర్గామిని తయారు చేయడానికే 10 నుంచి 12 ఏళ్లు పడుతుందని అంచనా. రెండు SSNలు 95 శాతం దేశీయంగా తయారుకానున్నట్లు సమాచారం. కొన్ని డిజైన్ కన్సల్టెన్సీ కోసం మాత్రమే విదేశీ సహాయం తీసుకుంటామని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. స్థానికంగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఉపయోగం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.




# మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకున్న మధ్యప్రదేశ్ భామ నిఖిత పోర్వాల్

అందాల పోటీలలో మధ్యప్రదేశ్ యువతి నిఖిత పోర్వాల్ సత్తా చాటింది. ప్రతిష్టాత్మక 60వ ఎడిషన్ ఫెమినా మిస్ ఇండియా ఫైనల్ పోటీలు ముంబాయిలో బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఇక ఈ పోటీల్లో 2024కు గాను ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని మధ్యప్రదేశ్‌కు చెందిన నిఖిత పోర్వాల్ దక్కించుకుంది. గతేడాది మిస్ ఇండియా టైటిల్ గెలిచిన రాజస్థాన్‌కు చెందిన నందినీ గుప్తా కిరిటాన్ని నిఖిత పోర్వల్‌కు అందించింది. మరోవైపు ఈ పోటిల్లో నిఖిత పోర్వాల్‌కి గట్టిపోటినిచ్చిన రేఖా పాండే మొదటి రన్నరప్‌గా నిలువగా.. ఆయుశీ దోలకియా రెండవ రన్నరప్‌గా నిలిచింది. ఇక మిస్ ఇండియా కిరిటం దక్కించుకున్న నిఖితా మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనుంది. బుధవారం రాత్రి అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలకు సినీ తారలతో పాటు పలు రంగానికి చెందిన ప్రముఖులు తరలి వచ్చారు. స్టేజీపై ఆట, పాటలతో హోరెత్తించారు.



## మనీలాండరింగ్ కేసులో.. విచారించిన ఈడీ..!

మనీలాండరింగ్ కేసులో ప్రముఖ నటి తమన్నా భాటియాను ప్రశ్నించినట్లు
హెచ్‌పీజెడ్ టోకెన్ మొబైల్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ నటి తమన్నా భాటియాను ప్రశ్నించినట్లు ఈడీ అధికార వర్గాలు తెలిపాయి. యాప్ ద్వారా బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీలను మైనింగ్ సాకుతో చాలామంది ఇన్వెస్టర్లను
మోసం చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఇందులో తమన్నా భాటియాపై ఎలాంటి నేరారోపణలు లేవు. కానీ, ఎన్‌ఫో
ర్స్‌మెంట్ డైరెక్టరేట్ గౌహతి కార్యాలయంలో విచారించింది. అంతకు ముందు ఈడీ కార్యాలయానికి తమన్నా తల్లితో కలిసి
చేరుకుంది. ప్రస్తుతం ఇంకా వాంగ్మూలం తీసుకుంటున్నట్లు సమాచారం. యాప్‌ని ప్రమోట్ చేశారని.. అందుకు కొంత డబ్బు
తీసుకున్నారని, ఆమెపై ఎలాంటి నేరారోపణలు లేవని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. తమన్నాను ఈడీ విచారించడం
ఇది రెండోసారి. ఇంతకు ముందు మహాదేవ బెట్టింగ్ యాప్ కేసులో విచారించింది. మహాదేవ అనుబంధ సంస్థ అయిన
ఫెయిర్‌ప్లే యాప్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ గేమ్ మ్యాచ్‌లను ప్రసారం చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై మహారాష్ట్ర
సైబల్ సెల్ ఏప్రిల్‌ను విచారణకు పిలిచింది. మార్చిలో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో 76 చైనీస్ నియంత్రిత సంస్థలతో
సహా 299 సంస్థలను నిందితులుగా చేర్చింది. ఇందులో పది మంది చైనీస్ మూలాలు ఉన్న డైరెక్టర్లు ఉన్నారు. రెండు సంస్థలు
ఇతర విదేశీ పౌరులతో నియంత్రించబడుతున్నాయని పేర్కొంది. కొహిమా పోలీసులకు చెందిన సైబర్ క్రైమ్ యూనిట్ దాఖలు
చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. ఇందులో బిట్‌కాయిన్, ఇతరత్రా భారీ రాబడి వస్తుం
దని చెప్పి పెట్టుబడిదారులను మోసగించినందుకు ఐపీసీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని పలు సెక్షన్ల కింద అభియోగాలు
మోపారు. నిందితులు పెట్టుబడిదారులను మోసం చేసేందుకు 'హెచ్‌పీజెడ్ టోకెన్' మొబైల్ ఫోన్ అప్లికేషన్‌ను ఉపయోగించా
రని పోలీసులు తెలిపారు. నేరాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తరలించేందుకు డమ్మీ డైరెక్టర్లతో షెల్ కంపెనీల తరఫున బ్యాంకు
ఖాతాలు, మర్చంట్ ఐడీలు తెరిచినట్లు ఈడీ పేర్కొంది. రూ.57వేల పెట్టుబడి పెడితే మూడునెలల పాటు రోజుకు రూ.4వేల
రిటర్న్స్ ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. అయితే, పెట్టుబడి పెట్టిన వారికి కేవలం ఒక నెల మాత్రమే డబ్బులు చెల్లించారు. ఈ
తర్వాత ఈడీ దాడులు నిర్వహించి రూ.455కోట్ల విలువైన స్థిరాస్తులు, డిపాజిట్లను స్వాధీనం చేసుకున్నది.





## శాసించడానికి వస్తున్న పుష్పరాజ్..

దేశంలోని సినీ ప్రేమికులంతా విడుదలకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'పుష్ప 2' ఒకటి. అల్లు అర్జున్‌ని పాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టిన 'పుష్ప'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 6న విడుదల కానుంది. అంటే.. సరిగ్గా 50రోజుల్లో పుష్పరాజ్ మళ్లీ వెండితెరపై ప్రత్యక్షం కానున్నాడన్న మాట. ఈ సందర్భంగా బన్నీ మాసివ్ లుక్‌తో ఉన్న పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. సింహాసనాన్ని అధిష్టించిన పుష్పరాజ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పుష్పరాజ్ రూల్‌కి కౌంట్ స్టార్ట్ అయ్యిందని, ఇందులోని ప్రతి సన్నివేశం గూజ్‌బంప్స్ తెప్పిస్తుందని, ప్రేక్షకుల ఊహలకు అందని స్థాయిలో సినిమా ఉండబోతున్నదని మేకర్స్ తెలిపారు. దర్శకుడు సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఏ విషయంలోనూ రాజీ పడకుండా సినిమాను తెరకెక్కిస్తున్నారనీ, తొలిపార్ట్‌ని తలదన్నేలా ఆయన టేకింగ్ ఉంటుందని, దేవిశ్రీ సంగీతం, మిరోస్లా క్యూబా బ్రోజెక్ ఛాయాగ్రహణం ఈ సినిమాకు హైలైట్ కానున్నాయని మేకర్స్ తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఇతర పాత్రధారులు.

## మిస్టరీ థ్రిల్లర్ 'గగన మార్గన్'

విజయ్ ఆంటోని హీరోగా నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ 'గగన మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకుడు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ నిర్మిస్తున్నది. ఈ సినిమా టైటిల్‌ను ఇటీవలే రివీల్ చేశారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. డిటెక్టివ్ ఫిక్షన్ కథాంశమిది. మర్డర్ మిస్టరీ నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠను పంచుతుంది. విజయ్ ఆంటోని పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. నీటి అడుగుభాగాన చిత్రీకరించిన సన్నివేశాలు, విజువల్ ఎఫెక్ట్స్ ప్రధానాకర్షణగా నిలుస్తాయి' అన్నారు. ఈ చిత్రానికి రచనదర్శకత్వం: లియోజాన్ పాల్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com